## నాల్గవ పాఠం الدرس الرابع

### ఇస్లాంలో ఆరాధన العبادة في الإسلام

చిత్తశుద్ధితో అల్లాహ్ కు ప్రత్యేకించి మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పద్ధతికి అనుగుణంగా చేసిన ఆరాధననే అల్లాహ్ స్వీకరిస్తాడు. ఉదాః నమాజ్ ఒక ఆరాధన. అది కేవలం అల్లాహ్ కొరకే చేయాలి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేసి చూపిన పద్ధతిలోనే చేయాలి. **ఎందుకనగాః**

1- ఆరాధన చిత్తశుద్ధితో ఏకైక అద్వితీయుని కొరకే చేయాలని స్వయంగా అల్లాహ్ ఆదేశించాడు. ఆయనతో పాటు ఇతరుల ఆరాధన, ఆయనకు సాటి కల్పించినట్లగును. అల్లాహ్ ఆదేశం: ((**అల్లాహ్ నే ఆరాధించండి. ఎవరినీ ఆయనకు భాగస్వాములుగా చేయకండి**)). (**4:36**).

2- ధర్మం, షరియత్ కు సంబంధించిన ఆదేశాలిచ్చే హక్కు (Legislative power) కేవలం అల్లాహ్ కే ఉంది. ఇతరుల ఆరాధనను అల్లాహ్ ధర్మసమ్మతం చేయలేదు. అల్లాహ్ ధర్మ సమ్మతం చేయని ఆరాధన ఏ మనిషైతే చేస్తాడో అతడు Legislative power(1) ను తన చేతిలోకి తీసుకున్నవాడవుతాడు.

3- మన కొరకు ధర్మాన్ని అల్లాహ్ సంపూర్ణం చేశాడు. అల్లాహ్ సంపూర్ణం చేసిన ధర్మంలో లేని ఆరాధన కనిపెట్టినవారు, ఆచరించినవారు సంపూర్ణ ధర్మంలో లోపం చూపినవారవుతారు.

4- మనిషి తనకు నచ్చిన ఆరాధన, తాను కోరిన విధంగా చేయుటయే సరిఅయినదై ఉంటే, విభిన్న అభిరుచుల కారణంగా ప్రతి మనిషికీ తనదైన ప్రత్యేక ఆరాధన ఉండేది.

### ఇస్లాం మూలసూత్రాలు العبادة في الإسلام

అల్లాహ్ ఆదేశం ప్రకారం ఇస్లాం మూల సూత్రాలు ఐదు.

1- (లాఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్రసూలుల్లాహ్) 'అల్లాహ్ తప్ప సత్య ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క ప్రవక్త అని సాక్ష్యమిచ్చుట. 2- నమాజు స్థాపించుట. 3- జకాత్ (విధి దానం) చెల్లించుట. 4- రమజాను మాసములో ఉపవాసం ఉండుట. 5- హజ్ చేయుట.

### ఇస్లాం మనతో ఏమి కోరుతుంది మూలసూత్రాలు ماذا يريد منا الإسلام

ముస్లిం అంటే ప్రపంచాన్ని వదులుకోవాలి, మస్జిదులోనే ఉండాలి, అక్కడి నుండి వెళ్ళకూడదు, సామాన్య జీవితం గడుపుటకు ప్రజలతో కలసి మెలసి ఉండవద్దు అని ఇస్లాం చెప్పదు, ఎంత మాత్రం చెప్పదు. దానికి భిన్నంగా ముస్లిములు అత్యుత్తమ నాగరికతతో

[1] మానవుడు చేసే శాసన నిర్మాణాలు అల్లాహ్ శాసనాలకు విరుద్ధంగా లేనిచో వాటిని అమలు పరచుట తప్పేమి కాదు.

జీవించాలని, నాగరికులకు నాయకులుగా ఉండాలని ప్రోత్సహిస్తుంది. అత్యంత ధనవంతులుగా ఉండవచ్చని, అందరికంటే ఎక్కువ విద్యావంతులయి ఉండవచ్చని బోధిస్తుంది. ప్రతి ముస్లిం తన శరీర హక్కును గమనిస్తూ మంచి ఆహారం తీసుకోవాలి, వ్యాయమం చేయాలని, తన మనస్సు హక్కును గమనిస్తూ నిషిద్ధతలకు పాల్పడకుండా ఆనందపరిచేవాటిని ఉపయోగించాలని, సహవాసి (భార్య/భర్త) హక్కును గమనిస్తూ వారితో ఉత్తమంగా మెలగాలని, వారి పట్ల మంచి శ్రద్ధ కలిగి ఉండాలని, సంతానం హక్కును గమనిస్తూ వారికి ఉత్తమ శిక్షణ ఇవ్వాలని, మంచి విద్యాబుద్ధులు నేర్పాలని, కనికరంతో మెలగాలని, సమాజం హక్కును గమనిస్తూ వారికి ప్రతి మంచి చేరవేయడంలో ముందుగా ఉండాలని ఆదేశిస్తుంది. అంతే కాదు: అసలైన సృష్టికర్త అల్లాహ్ యొక్క హక్కును గమనిస్తూ ఆయన ఏకత్వాన్ని (అంటే ఆయన్ని మాత్రమే ఆరాధిస్తూ), ఆయన విధేయత పాటిస్తూ ఉండాలి.

## ఇస్లాం ద్వారా పూర్వ పాపాలన్నీ తొలగిపోతాయి الإسلام يهدم ما كان قبله

అల్లాహ్ తన దయకారుణ్యంతో ఇస్లాంని పూర్వ పాపాలను నిర్మూలించేదిగా చేశాడు. ఎవరైనా ఇస్లాం స్వీకరించాడంటే తాను అవిశ్వాసంలో ఉండి చేసిన పాపాలన్నిటినీ అల్లాహ్ క్షమించేస్తాడు. అతడు పాపాల నుండి ప్రక్షాళనం పొందుతాడు.

తౌబా ద్వారం కూడా తెరచి ఉంది, పాపాలు ఎంత ఎక్కువ ఉన్నా క్షమాపణ కోరుకోవడంలో వెనకుండొద్దు. మనిషికి తౌబా అవసరం ఎల్లవేళల్లో ఉంది, చాలా ఎక్కువగా ఉంది, ఎందుకనగా ప్రతి మనిషితో ఏదో ఓ తప్పు దొర్లుతునే ఉంటుంది, తప్పు చేసేవాళ్ళలో తౌబా చేస్తూ ఉండేవారే ఉత్తములు అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడా చెప్పి ఉన్నారు. మనిషి పాప రహితుడు కాదు గన అల్లాహ్ తన దయ కరుణతో తౌబా ద్వారం తెరచి ఉంచి, తౌబా చేస్తూ ఉండాలని ఆదేశించాడు కూడా.

## ఇస్లాం ధర్మంలో ప్రవేశం ఎలా? كيف تدخل في دين الإسلام

అల్లాహ్ వద్ద ముక్తి పొందే మార్గం ఇదేనని గ్రహించిన ప్రతి ఒక్కరు అందులో ప్రవేశించుట తప్పనిసరి. దాన్ని అనుసరించకుండా ఏ మనిషికీ స్వర్గం ప్రాప్తించదు. నరకం నుండి ముక్తి లభించదు. నీవు ఇస్లాం స్వీకరించాలనుకుంటే? "లాఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదుర్ రసూలుల్లాహ్"ను (అంటే అల్లాహ్ తప్ప సత్య ఆరాధ్యుడెవడూ లేడు. ముహమ్మద్ అల్లాహ్ యొక్క ప్రవక్త అని) సంపూర్ణ విశ్వాసంతో నోటితో పఠించు. పిదప ఇస్లాంకు సంబంధించిన విషయాలను నేర్చుకుంటూ ఉండు, ఒక్కో విషయాన్ని ఆచరిస్తూ ఉండు. ఉదాహరణకుః నమాజ్ ఆచరించాలి, దాని విధానం నేర్చుకోవాలి. అలాగే ఇతర ఆదేశాలు. ఇస్లామీయ బోధనలను వివరించు లెట్రిచర్ / సాహిత్యం చాలా ఉన్నాయి. వాటిని చదవడం మరువకండి. దావా సెంటర్లను సంప్రదించండి.